01ATP29F_01ATP29F.qxd 29-08-2025 PM 11:14 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 30 ఆగస్టు 2025 | పేజీలు : 04

పెద్దారెడ్డికి అత్యున్నత న్యాయస్థానం అనుకూల తీర్పు

- మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి సుప్రీంకోర్టు భరోసా - కోర్టు ధిక్కరణపై హైకోర్టు స్టేను నిలువరించిన సుప్రీంకోర్టు

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి, ఆగస్టు29, ప్రభాతవార్త: తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో శుక్రవారం ఊరట లభించింది. ఏపీ హైకోర్టులో పోలీసులపై పెద్దారెడ్డి కోర్టు ధిక్కరణ పిటిషన్ వేయగా దానిపై హైకోర్టు విధించిన స్టేను సుప్రీంకోర్టు కొట్టివేసింది. హైకోర్టు స్టేపై పెద్దారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించగా ఆయన తరపున న్యాయవాదులు సిద్ధార్థ దావే, అల్లంకి రమేష్, పొన్నవోలు సుధాకర్‌రెడ్డిలు వాదించారు. ఈ సందర్భంగా తాడిపత్రిలో నెలకొన్న పరిస్థితులను పెద్దారెడ్డి తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొనిపోగా..మీరు మాజీ ఎమ్మెల్యే కాబట్టి మీరు నిర్భయంగా తాడిపత్రికి వెళ్లవచ్చని, మీ నియోజకవర్గంలోనికి వెళ్లకుండామిమ్మల్ని ఎవరు ఆపుతారని, అవసరమైతే ప్రయివేటు సెక్యూరిటీని ఏర్పాటు చేసుకొని వెళ్లండి అంటూ పెద్దారెడ్డికి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సూచించినట్లు తెలిసింది. పోలీసులు కూడా సెక్యూరిటీ ఇవ్వాల్సిందిగా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఏపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని, తనను తాడిపత్రిలోని తన ఇంటికి వెళ్లనివ్వడం లేదని పెద్దారెడ్డి సుప్రీంకోర్టులో కేసు వేయగా సుప్రీంకోర్టు పై విధంగా స్పందించింది. గతంలో పెద్దారెడ్డి కోర్టు ధిక్కరణ వ్యాజ్యం వేయగా ఏపీ హైకోర్టు సింగిల్ జడ్జి జస్టిస్ హరినాథ్ పెద్దారెడ్డిని పోలీసు రక్షణలో తాడిపత్రికి అనుమతించాలని ఇచ్చిన తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే విధించడం, సదరు స్టేను సవాలు చేస్తూ పెద్దారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో బుధవారం అత్యున్నత న్యాయ స్థానం ఈ తీర్పును వెలువరించింది. అనుకూల తీర్పు రావడం పట్ల మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్పందిస్తూ హర్షం వ్యక్తం చేస్తూ న్యాయం గెలిచిందని వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు సంబంధించిన వివరాలు ఎస్పీకి అందజేసి, సుప్రీంకోర్టు నిబంధనల మేరకు పోలీసులకు సహకరిస్తానని ఆయన తెలిపారు. త్వరలోనే తాడిపత్రికి వెళ్లి తన అనుచరులను, పార్టీ నాయకులను, కార్యకర్తలను కలసి ప్రజాసేవలో పాలు పంచుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి పెద్దారెడ్డి తరపు న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డితో కలసి మీడియాతో మాట్లాడుతూ కోర్టు ధిక్కరణపై స్టే విధిస్తూ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన ఆదేశాల పట్ల సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసిందని పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని, హైకోర్టు మొదట ఇచ్చిన ఆదేశాలను పొందుపరచి 13 సార్లు వినతి పత్రాలిస్తే కూడా జిల్లా ఎస్పీ కుంటి సాకులు చెప్పి కోర్టు ఆదేశాలను ఖాతరు చేయని పరిస్థితి తీసుకొచ్చారని ఆయన అన్నారు. న్యాయస్థానం ఆదేశాలను అధికారులు అమలు చేయకపోతే, గౌరవించకపోతే, లెక్కచేయకపోతే దీన్ని రాజ్యాంగ వైఫల్యమనక మరేమంటారని, తాడిపత్రిలో శాంతి భద్రతలు విఫలమవడం కాదు రాజ్యాంగమే విఫలమైందని చెప్పవచ్చని పొన్నవోలు వ్యాఖ్యానించారు.

నేడు కొత్త బార్ లైసెన్సుల లాటరీ ప్రక్రియ 4 »»..

పరిటాల రవీంద్రకు మరణం లేదు.. ఆయన ప్రతి గుండెలో బ్రతికే ఉన్నారు

- పరిటాల రవికి దేవుడు ఇచ్చిన తండ్రి ఎన్టీఆర్.. పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- రామగిరిలో పరిటాల రవీంద్ర, ఎన్టీఆర్ క్యాంస్య విగ్రహాల ఆవిష్కరణ
- వేలాదిగా తరలివచ్చిన అభిమానులు.. భారీ స్థాయిలో వెయ్యి మందికి పైగా రక్తదానం
- పరిటాల రవి ఆశయాల్ని శ్రీరామ్, సిద్ధార్థ ముందుకు తీసుకెళ్తున్నారు : సునీత
- మమ్మల్ని నడిపిస్తున్న అభిమానుల రుణం తీర్చుకోలేనిది : శ్రీరామ్

విగ్రహాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు , పరిటాల సునీతను, శ్రీరామ్‌ను గజమాలతో సత్కరిస్తున్న టిడిపి నేతలు

రామగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త

పరిటాల రవీంద్రకు మరణం లేదని.. ఆయన ప్రతి అభిమాని గుండె చప్పుడులో బ్రతికే ఉన్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహావిష్కరణ పండుగ వాతావరణలో జరిగింది. రాప్తాడు నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాదిమంది అభిమానుల మధ్య ఈ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురం, హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రుల సహకారంతో రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ప్రారంభించారు. అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి వెయ్యి యూనిట్లకు పైగా రక్తదానం చేశారు. ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ.. అభినందించారు. అలాగే బెంగళూరుకు చెందిన ఎం.ఎస్.రామయ్య ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు తొమ్మిది వందల ఎనభై మందికి ఇక్కడ వివిధ రకాల పరీక్షలు నిర్వహించి.. మందులు, కళ్ళ అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం రామగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కాంస్య విగ్రహాల ఆవిష్కరణ జరిగింది. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ భారీగా తరలివచ్చిన అభిమాన జనసందోహం నడుమ విగ్రహాల్ని ఆవిష్కరించారు. అభిమానులు భారీ గజమాలను క్రేన్ సాయంతో ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాలకు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పరిటాల రవీంద్ర విగ్రహాన్ని మా సొంత మండల కేంద్రంలో ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మాకు ఆరాధ్య దైవంగా భావించే ఎన్టీఆర్ విగ్రహంతో పాటు పరిటాల రవి విగ్రహాలు ఏర్పాటు చేయాలని చాలా రోజులుగా కార్యకర్తలు, అభిమానులు కోరుతున్నారన్నారు. వారి అభిష్టం మేరకే ఈ విగ్రహాలను ఆవిష్కరించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావడమే కాకుండా రక్తదానం చేయడం చూస్తుంటే.. పరిటాల రవి జనం గుండెల్లో ఎంతగా గూడు కట్టుకున్నారో తెలుస్తోందన్నారు. రక్తదానం చేసిన ప్రతి అభిమానికి మా కుటుంబం తరుపున కృతజ్ఞతలు చెబుతున్నట్టు చెప్పారు. శనివారం రోజు పెనుకొండలో పరిటాల రవి కాంస్య విగ్రహావిష్కరణ జరుగుతోందని.. ఈ కార్యక్రమం కోసం ముందుకొచ్చిన మంత్రి సవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పెనుకొండ అంటే పరిటాల రవికి ఎంతో ఇష్టమైన ప్రాంతమని.. ఆయన ఆ రోజుల్లో ఇక్కడ పెత్తందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలు ఎవరూ మర్చిపోలేరన్నారు. అరాచకం రాజ్యమేలుతున్న సమయంలో పరిటాల రవి ఇక్కడ ప్రజల పక్షాన నిలబడ్డారన్నారు.

పరిటాల రవి ఆశయాలు ఎంతో గొప్పవని.. కానీ అలాంటి వ్యక్తి గురించి కొందరు విమర్శలు చేయడం వారి కుసంస్కారానికి నిదర్శనమన్నారు. ఎంతో మంది అన్నదాతలకు అండగా నిలిచారన్నారు. పేదింట పెళ్లిళ్లు చేసి పెద్ద దిక్కుగా నిలబడ్డారన్నారు. వేల మందితో రక్తదానం చేయించి ప్రాణాలు కాపాడారన్నారు. పరిటాల రవి ఆశయాలను ఆయన కుమారులు పరిటాల శ్రీరామ్, సిద్ధార్థలు ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పరిటాల రవిని అభిమానించే వారు ఎక్కడ ఉన్నా జయంతి వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. ఆయన కొడుకుగా పుట్టడం ఎంతో గర్వంగా ఉందని.. కానీ తండ్రి ప్రేమ నాకు చిన్న వయసులోనే దూరమైందన్నారు. కానీ ఆ ప్రేమను వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు మాకుటుంబానికి అందించారన్నారు. మమ్మల్ని ముందుండి నేటికీ నడిపిస్తున్నారని.. వారికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. పరిటాల రవి ఆరోజు పిలుపునిచ్చిన రక్తదాన యజ్ఞం నేటికీ ఇలా నిర్వఘ్నంగా సాగుతోందన్నారు. ఆయన ఇచ్చిన పిలుపుతో అభిమానులు ప్రతి జయంతి, వర్ధంతికి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇది ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతోందన్నారు. నేను చిన్న వయసులోనే తండ్రికి దూరమయ్యానని.. అలాగే పరిటాల రవి కూడా తండ్రికి దూరమయ్యారన్నారు. ఆ తర్వాత ఆయనకు కొండపల్లి సీతారామయ్య, ఎన్టీఆర్ లు తండ్రి స్థానంలో ముందుండి నడిపించారన్నారు. తాను తన తాత పరిటాల శ్రీరాములును చూడలేదని.. కానీ తాతగా భావించి ఎన్టీఆర్ ను పరిటాల రవీంద్ర ద్వారా చూశానన్నారు. పరిటాల రవి ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని, కరవు లేకుండా వలసలు లేకుండా చూడాలని తపించారన్నారు. అది పరిటాల సునీత సాధించారని కానీ అది చూసి సంతోషించేందుకు పరిటాల రవీంద్ర లేకపోవడం బాధ కలిగిస్తోందన్నారు. తమ కట్టె కాలే వరకు తెలుగుదేశం పార్టీలో సైనికుల్లా పని చేస్తామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆశయాల కోసం నిలబడుతామని శ్రీరామ్ తెలిపారు. పెనుకొండ అంటే పరిటాల రవి.. పరిటాల రవి అంటే పెనుకొండ అనే ముద్ర ఉందని.. అలాంటి ప్రాంతంలో రవి విగ్రహం పెడుతుండటం సంతోషంగా ఉందన్నారు. ఇందుకు మంత్రి సవితకు తమ కుటుంబంతో పాటు పరిటాల రవి అభిమానుల తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. పరిటాల రవి విగ్రహాల స్థాపన ద్వారా ఆయన ఈ ప్రాంతంలో చేసిన పోరాటాలు, పేదల పక్షాన నిలబడిన తీరు.. భావితరాలకు తెలియాలనే ఈ కార్యక్రమాలు చేస్తున్నట్టు శ్రీరామ్ తెలిపారు.

రక్త దానం నిర్వహిస్తున్న దృశ్యం

విగ్రహావిష్కరణకు విచ్చేసిన జనం

నేడు కే శే పల్లె ఉమా 7 వ వర్ధంతి

- వర్ధంతి సందర్భంగా భారీగా ఏర్పాట్లు - ఉమా వర్ధంతికి భారీగా తరలిరానున్న అభిమానులు

అనంతపురం : ఆగస్టు 29, (ప్రభాత వార్త బ్యూరో)

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా 7 వ వర్ధంతినీ శనివారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉమా వర్ధంతి సందర్భంగా రాప్తాడు మండలం ప్రసన్న పల్లి సమీపంలోని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పల్లె ఉమా ఘాటు వద్ద మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు ఘనంగా నివాళులు అర్పించనున్నారు. పల్లె ఉమా వర్ధంతి వేడుకలకు పుట్టపర్తి నియోజకవర్గం నుంచే కాకుండా అనంతపురం ,సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి పల్లె అభిమానులు భారీగా తరలిరానున్నారు. ఉమా వర్ధంతి సందర్భంగా శుక్రవారం ప్రసన్నాయన పల్లి వద్ద మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో భోజన ఏర్పాట్లు, రక్తదాన శిబిరాలు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అందుకు తగిన ఏర్పాట్లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితోపాటు పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు , పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ సుబ్బారావు , మన్మధేశ్వర్ రెడ్డి ,బండి రమేష్ బాబు, వైభవ్ , ఎమ్మెల్యే పిఏ ముద్దుపాటి లక్ష్మీనారాయణ , పీవీ కేకే డిగ్రీ కళాశాల రమణ , భాషా, కళాశాల సిబ్బంది

పలువురు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన సర్టిఫికెట్ల పరిశీలన

- రెండో రోజు 129 మంది అభ్యర్థులకు కాల్‌లెటర్స్ - తొమ్మిది మంది గైర్హాజరు
- 25 మంది పీహెచ్ అభ్యర్థుల సర్టిఫికెట్లు జిజిహెచ్‌కు రెఫర్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

నగర శివారు ఆలమూరు రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ పీజీ కళాశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న మెగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ శుక్రవారం ముగిసింది. మొదటిరోజు 625 మంది అభ్యర్థులను సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకావాలని కాల్ లెటర్లు పంపించడం జరిగింది. అందులో ఐదు మంది విద్యార్థులు హాజరు కాలేదు. అంతేకాకుండా రెండో రోజు 124 మంది అభ్యర్థులు సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకావాలని కాల్ లెటర్లు పంపించడం జరిగింది.

ఈ ప్రక్రియకు తొమ్మిది మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.మొత్తం 129 మంది అభ్యర్థులలో మొదటిరోజు హాజరుకాని 5 మంది అభ్యర్థులతో పాటు మరో నలుగురు అభ్యర్థులు రాకపోవడంతో విద్యాశాఖ అధికారులు వారికి ఫోన్ చేసి పిలిపించడం జరిగింది. అలా అందరు అభ్యర్థుల సర్టిఫికెట్లను ఉదయము నుండి సాయంత్రం వరకు టీం సభ్యులు పరిశీలించడం జరిగింది. ఇందులో 9 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, వీరు శనివారం వస్తే సర్టిఫికేట్లు పరిశీలన చేస్తామని అధికారులు తెలిపారు.

25 మంది పీహెచ్ అభ్యర్థుల సర్టిఫికెట్లు జిజిహెచ్‌కు రెఫర్:

మెగా డీఎస్సీలో సర్టిఫికెట్లు పరిశీలన పూర్తి చేసుకున్న 25 మంది పీహెచ్ అభ్యర్థుల సర్టిఫికెట్లను కర్నూలు, అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రులకు రెఫర్ చేసినట్లు జిల్లా అబ్జర్వర్, డీఈవోలు తెలిపారు. వీరు శనివారం సాయంత్రం లోపు ఆసుపత్రులలో పొందిన సర్టిఫికెట్లను ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి కి అందజేయాలని తెలిపారు.

జిల్లా అబ్జర్వర్ పర్యవేక్షణ :

జిల్లా అబ్జర్వర్, జేడీ సుబ్బారావు, డీఈఓలు ప్రసాద్ బాబు, క్రిష్టప్ప పర్యవేక్షణలో మెగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ జరిగింది.

మాజీ మంత్రి సహకారంతో సదుపాయాలు :

విద్యాశాఖ అధికారులు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సహకారంతో సర్టిఫికెట్ల పరిశీలనకు వచ్చిన మెగా డీఎస్సీ అభ్యర్థులకు అవసరమయ్యే సదుపాయాలను కల్పించారు. అధికారులతో పాటు వివిధ శాఖ ఉద్యోగులకు, అభ్యర్థులకు రెండు రోజులపాటు ఉచితంగా భోజనం పెట్టడం జరిగింది. అదేవిధంగా షామియాలు, కుర్చీలు, చల్లని త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పించారు.

మెడికల్ సిబ్బంది కూడా అవసరమయ్యే మందులతో అందుబాటులో ఉన్నారు. అదేవిధంగా అనంతపురం రూరల్ సీఐ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

అభ్యర్థిపై మరొక అభ్యర్థి డీఇఓకు ఫిర్యాదు :

ఈ సందర్భంగా బండారు రవి మాట్లాడుతూ... నేను మెగా డీఎస్సీలో అనంతపురం జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు పరీక్షను రాయడం జరిగింది. స్కూల్ అసిస్టెంట్ తెలుగులో 7410040 మార్కులతో ఉత్తీర్ణత సాధించి జిల్లాలో 44వ ర్యాంకును పొందడం జరిగింది. ఈ మెగా డీఎస్సీలో అనంతపురం జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు 9 మొత్తం 28 పోస్టులు కేటాయించడం జరిగింది. ఎస్సీ-2 రిజర్వేషన్‌కి 2 పోస్టులు కేటాయించడం జరిగింది. నేను ఎస్సీ-2రిజర్వేషన్‌లో 3 స్థానంలో ఉన్నాను. అయితే ఎస్సీ-2క్రింద మెగా డీఎస్సీలో మొదటి స్థానంలో ఉన్న బీర్ల రాజశేఖర్ (30.ఎండిఎస్సీ0080446) ఎన్ఎఫ్ఎస్‌సి 202/07 యోగి వేమన విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో ఫుల్ టైమ్ పి.హెచ్.డిలో చేరడం జరిగింది. అయితే అదే సంవత్సరంలో అనగా 2014లోనే శ్రీ సత్యసాయి తెలుగు పండిత్ శిక్షణా కళాశాలలో (తాడిపత్రి) రెగ్యులర్ టిపిటి కోర్సు చేసి తగు పట్టాను పొందడం జరిగింది.

అంతేగాక ఆ పట్టా ద్వారా మెగా డీఎస్సీకి అర్హత సాధించడం జరిగింది. ఇలా ఒకే టిసితో ఒకే సమయంలో రెండు కోర్సులు రెగ్యులర్‌గా చేయడం చట్టరిత్యా అసంబద్ధం. కావున బీర్ల రాజశేఖర్‌ను మెగా డీఎస్సీ ఎంపిక నుండి తప్పించి తరువాతి స్థానంలో ఉన్న నాకు డీఎస్సీలో అవకాశం కల్పించాలని కోరారు.

అభ్యర్థులతో మాట్లాడుతున్న జిల్లా అబ్జర్వర్, జేడీ సుబ్బారావు, డీఈఓలు ప్రసాద్ బాబు, క్రిష్టప్ప

పుట్టపర్తి మున్సిపాలిటీకి రూ.2 కోట్లు స్పెషల్ గ్రాంట్ మంజూరు 4 »»..

ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరగాలి

డివిజనల్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరావు

కంబదూరు, ఆగస్టు 29 ,ప్రభాతవార్త

పారిశుద్ధ కార్మికుడితో మాట్లాడుతున్న డిఎల్ డివో నాగేశ్వరరావు

ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ ప్రక్రియ పక్కగా జరగాలని పంచాయతీ సిబ్బందిని కళ్యాణదుర్గం డిఎల్ డివో నాగేశ్వరరావు ఆదేశించారు. ఉదయం 7 గంటల లోపు చెత్త సేకరణ చేపట్టి , ఫోటోలను ఎప్పటికప్పుడు డి పి ఆర్ సీ యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. శుక్రవారం కంబదూరు మండల పరిధిలోని ములకనూరు గ్రామంలో ఆయన పర్యటించారు. పారిశుధ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం చెత్త సంపద తయారీ కేంద్రాన్ని, మంచినీటి ట్యాంకుల నిర్వహణను తనిఖీ చేశారు. మంచినీటి సరఫరా, పారిశుధ్య పనులు, ఐవీఆర్ఎస్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. డిఎల్‌డిఓవెంట ఎంపీడీవో సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఎస్‌డబ్ల్యుపిసి సెంటర్‌లో కంపోస్ట్ ఎరువు తయారు

బ్రహ్మ సముద్రం ఆగస్టు 29 ప్రభాతవార్త

వర్మీ కంపోస్ట్ ఎరువును ప్యాక్ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రం లోని బ్రహ్మసముద్రం గ్రామ పంచాయతీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రం (యస్ డబ్ల్యు పి సి) నందు గ్రామం నందలి ఇండ్ల నుండి సేకరించిన తడి చెత్త నుండి తయారు చేసిన వర్మీ ఎరువు ప్రాసెస్ చేయడం జరిగింది. యస్ డబ్ల్యు పి సి సెంటర్ వినియోగంలో ఉన్నదని రైతులు గమనించి కంపోస్ట్ ఎరువు కావలసిన రైతులు పంచాయతీ కార్యదర్శినీ సంప్రదించి కొనుగోలు చేయవలసినదిగా ఎంపిడిఓకే రంగనాయకులు. పంచాయతీ కార్యదర్శి డి రాజేశ్. ప్రతికా ముఖంగా రైతులకు తెలియ చేశారు.

మండల వ్యాప్తంగ వినాయక చవితి వేడుకలు

వాడవాడలావెల్లి విరిస్తున్నఆధ్యాత్మిక శోభ

బ్రహ్మ సముద్రం ఆగస్టు 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఊరేగింపు చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని గ్రామాల యందు వైభవంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించారు మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి వినాయకుణ్ణి ప్రత్యేకపూష్పాల అలంకరణతో ముస్తాబుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అన్నద చేసారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వినాయక కమిటీ సభ్యులు గట్టి జాగ్రత్తలు తీసుకొన్నారు గ్రామాల యందు ఎలాంటి ఘర్షణలు జరుగకుండా బ్రాహ్మ సముద్రము యస్ఐ నరేంద్ర కుమార్ గట్టి బందోబస్తు నిర్వహించారు.

పోలేపల్లి వినాయకుని ఉత్సవాల్లో ముగ్గుల పోటీలు

బ్రహ్మసముద్రం ఆగస్టు 29 ప్రభాతవార్త

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మండలంలోని పోలేపల్లి గ్రామం లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు వినాయక ఉత్సవాలు సందర్భంగా మంజునాథ టెక్స్టైల్స్ ఓనర్స్ ముగ్గుల పోటి నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది ముఖ్య అతిథులుగా రీ లి సోమశేఖర్. రీ రీ గౌడ. శిలీశిమంజు. వీరేష్ రాజన్న. శివలింగ. కుమారి. హనుమప్ప గ్రామపెద్దలు పాల్గొన్నారు.

బై బై గణేశా కోలాహలంగా వినాయక నిమజ్జనం

శెట్టూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణనాథుడు

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శెట్టూరు మండల వ్యాప్తంగా విశేష పూజలందుకున్న వినాయక విగ్రహాలు శుక్రవారం గంగమ్మ ఒడికి చేరుకున్నాయి. శెట్టురు మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మూడురోజులపాటు భక్తులతో పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య నిమజ్జనం అశేష భక్త జనం మధ్య వైభంగా సాగింది. గణపతి బప్పా మోరియా అంటూ పురవీధులు మారుమోగాయి. పూజలు అందుకున్న వినాయక విగ్రహాలను సమీపంలోని బోవి లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవ సమితి సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. బ్యాండ్ మేళాలు డప్పులతో కోలాహలంగా భక్తులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిడ్డమైన చర్యలు తీసుకున్నారు.

వాట్సాప్ ద్వారా మాత్రమే సమాచారం తెలుపుతాం...

సర్వసభ్య సమావేశం వాయిదా....

వాయిదా సమాచారం చేరవేయని అధికారులు

గుమ్మఘట్ట ఆగష్టు 29 ప్రభాతవార్త

మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 28 వ తేదీ నియమించినట్లు ఎంపీడీవో ప్రకటన జారీ చేశారు 28వ తేదీ కోరం లేకపోవడంతో ఎంపీడీవో సర్వసభ్య సమావేశం వాయిదా వేశారు ఇదిలావుండగా 28వ తేదీ సమావేశం వాయిదా వేసినట్లు 29వ తేదీ సమావేశం నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలుపలేదని ఎంపీపీ వైస్ ఎంపీపీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కనీసం వాయిదా వేసినట్లు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు పని చేస్తున్నారని ఇటువంటి అధికారులు ద్వారా ప్రజాప్రతినిధులు కు గౌరవం లేకుండా పోయింది ఎంపిపి వైస్ ఎంపిపి ఎంపిటీసులు సర్పంచ్ లు అంటే కనీసం గౌరవం లేదా అని ఎంపిపి సర్పంచ్ ఎంపిటిసిలు ప్రశ్నిస్తున్నారు 29వ తేదీ సర్వసభ్య సమావేశం కూడా జరగలేదు వాయిదా వేసినట్లు గాని సర్వసభ్య సమావేశం ఎప్పుడూ నిర్వహిస్తారని గాని విలేకరులకు కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది ఈ విషయం పై ఎంపిడిఓ రామకృష్ణ ను వివరణ కోరగా సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు వాట్సాప్ గ్రూప్లో పంపినామని తెలిపారు.

ఎల్,ఆర్,ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

కిరికెర పంచాయతీ కార్యదర్శి నారాయణ

హిందూపురం టౌన్ ఆగస్టు 29 ప్రభాతవార్త

లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) ను కిరికెర పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి నారాయణ తెలిపారు. జులై 26-2025 నుండి అక్టోబర్ 25-2025లోపు రెగ్యులరైజేషన్ పథకాన్ని సద్వినియోగం తీసుకోవాలని తెలిపారు. ఒక ఎకరం లేఅవుట్ కు 10 సెంట్లు పంచాయతీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాల్సి ఉంటుంది, ప్రభుత్వ నిబంధనల మేరకే లేఅవుట్లు వేయాలని అనధికారికంగా లేఅవుట్లు వేస్తే వాటిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతులతో లేవట్ల నిర్మించుకుంటే టాక్స్ 14 శాతానికి బదులుగా రెగ్యులరైజేషన్ చేసుకుంటే ట్యాక్స్ ఏడు శాతం చెల్లిస్తే సరిపోతుందని అన్నారు. వ్యాపారులు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి నారాయణ కోరారు.

బై బై గణేశా... కోలాహలంగా వినాయక నిమజ్జనం

అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్ సహాయంతో కట్టుదిడ్డమైన చర్యలు తీసుకున్న ఎస్ఐ లోకేష్

కంబదూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణనాథుడు

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కంబదూరు మండల వ్యాప్తంగా విశేష పూజలందుకున్న వినాయక విగ్రహాలు శుక్రవారం గంగమ్మఒడికి చేరుకున్నాయి. కంబదూరు మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీలో మూడు రోజులపాటు భక్తులతో పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య నిమజ్జనం అశేష భక్త జనం మధ్య వైభంగా సాగింది. గణపతి బప్పా మోరియా అంటూ పురవీధులు మారుమోగాయి. వైఎస్ ఆర్ సర్కిల్, పుట్టన్న వీధి, బాగేపల్లి వీధి, గుండ్లపల్లి, ఓల్డ్ మార్కెట్, కోట తదితర కాలనీలో పూజలు అందుకున్న వినాయక విగ్రహాలను సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవ సమితి సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. డీజేలు, బ్యాండ్ మేళాలు డప్పులతో కోలాహాలంగా భక్తులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ లోకేష్ పర్యవేక్షణలో డ్రోన్ సహాయంతో పోలీసులు కట్టుదిడ్డమైన చర్యలు తీసుకున్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం

బెలుగుప్ప, ఆగస్టు 29 ప్రభాతవార్త

తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవంను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ఎస్ఐ శివ, ఎంఈఓ-2 హరికృష్ణ, ట్రైనీ ఎస్ఐ జయరామిరెడ్డి, ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్ సరిత, బయోలాజికల్ సైన్స్ అసిస్టెంట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివ మాట్లాడుతూ.. జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసి నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఎలాంటి చెడు అలవాట్లకులోను కాకుండా మొబైల్ వాడకం పట్ల అప్రమత్తంగా ఉండి మంచి కోసం వినియోగించుకోవాలని, ఈ వయసులో ఎలాంటి ఆకర్షణలకులోను కాకుండా చదివే జీవిత పరమావధిగా మలుచుకోవాలని ఉత్తమ పౌరులుగా మీ పాఠశాలకు మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి మంచిపేరు తీసుకొని రావాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా క్రితం సంవత్సరం 10వతరగతిలో 550మార్కులుపైన సాధించినసాధించిన ఇద్దరు విద్యార్థులకు ఈశ్వరి 572, మధు శ్రీ 569 మార్కులు సాధించిన వీరికి ఒక్కొక్కరికి 5000 చొప్పున 10000 రూపాయలను వారి తండ్రులకు అందజేశారు. నేనిచ్చే ఈ బహుమానం ప్రతి ఒక్క విద్యార్థి స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో 550 మార్కులుపైబడి ఎక్కువ మంది విద్యార్థులు సాధించాలని కోరారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని క్రీడలలో పాల్గొని విజయం సాధించిన క్రీడాకారులకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా మెడల్స్, బహుమతులను అందజేశారు. ఈ బహుమతులకు మార్చ్ ఫాస్ట్ సైడ్ డ్రమ్మును మల్లారెడ్డి ఎంఈఓ-1, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గుత్తి డివిజన్ వారు 5000 రూపాయలు పాఠశాలకు వితరణగా అందజేశారు. అదేవిధంగా 2500 విలువగల మార్చి ఫస్ట్ సైడ్ డ్రంను జయరాం రెడ్డి ఎల్ఎఫ్ఎల్హెచ్ఎం పూర్వ విద్యార్థి వారు కూడా ఈ సందర్భంగా పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకట ప్రసాద్, పిడి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు సరిత, నాగరాజు, సంజీవ్ కుమార్, గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివాజీ శంభాజీ గర్జనతో బయలుదేరిన గజానన వినాయకుడు

కనేకల్లు ఆగస్టు 29 ప్రభాతవార్త

శివాజీ గర్జనతో ఊరేగింపుగా వెళ్ళిన గజానన యువత

మండల కేంద్రంలోని లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ దగ్గర గల గజానన వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం మూడు రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించగా. శుక్రవారం శ్రీ వినాయక స్వామిని ట్రాక్టర్ పై ప్రత్యేకంగా అలంకరించి విద్యుత్ దీపాలతో మేళ తాళాలతో డిజె సౌండ్లతో ముందుగా వినాయకునికి ప్రార్థన నిర్వహించి శివాజీ మహారాజు శంభో మహారాజు గర్జనతో వీధుల్లోని ప్రజలు చెవులు చిల్లులు పడేలా శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపు కొనసాగింది కార్యక్రమం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం రామనగర్ నందు గల హెచ్.ఎల్.సి తుంగభద్ర కాలవనందు శ్రీ విజ్ఞేశ్వర స్వామిని నిమజ్జనం కావించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెవెన్యూ పోలీస్ ఫైర్ సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాపా అభిలాష్ మోర్య ప్రవీణ్ మణికంఠ రామకృష్ణ వెంకీ తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు శ్రీమంతం వేడుకలు

-గర్భవతులకు మరింత సేవలు అందిస్తా

-లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్

లేపాక్షి, ఆగస్టు 29 ప్రభాతవార్త

గర్భవతులకు చీర సారె అందచేస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్

మండల కేంద్రమైన లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు శుక్రవారం సామూహిక శ్రీమంతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపిటిసి లలితమ్మ, మండల కోఆర్డినేటర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్ కుమార్, హిందూపురం మున్సిపల్ చైర్మన్ సతీమణి రాధమ్మ, బిజెపి కన్వీనర్ నరసింహమూర్తిలు మాట్లాడుతూ గర్భవతులు ప్రశాంత జీవనం కొనసాగించాలన్నారు. క్రమం తప్పక ప్రభుత్వాసుపత్రుల్లోనే చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీనివాస్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్‌లు ఆశీర్వదించారు. అనంతరం రామానందన్ మాట్లాడుతూ తన తల్లి జ్ఞాపకార్థం రమామని చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించానన్నారు. ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీమంతం వేడుకలో భాగంగా 169 మంది గర్భవతులకు చీర, సారేలను అందజేశారు. ఈ శ్రీమంతం కార్యక్రమం పుట్టింటి వారు చేసిన విధంగా వుందని పలువురు గర్భవతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వెంకటచిరంజీవి, ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, రామానందన్ మిత్రులు చెన్నకృష్ణ, భరత్, గంగరాజు, నవీన్‌రెడ్డి, చంద్ర, శైలజ, భారతి, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వైకాపా నాయకులు

లేపాక్షి, ఆగస్టు 29 ప్రభాతవార్త

మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

లేపాక్షి మండలంలోని కుర్లపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు భాస్కర్‌రెడ్డి తండ్రి ఆదినారాయణరెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే మండల కన్వీనర్ సయ్యద్‌నిస్సార్‌అహ్మద్, సర్పంచు ఆదినారాయణ, వైస్ ఎంపిపి అంజన్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బషీర్, తదితరులు కుర్లపల్లి గ్రామానికి చేరుకుని భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆదినారాయణరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరస, మైనార్టీ సెల్ నాయకులు ఆన్సర్, అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సిరివరంలో భక్తజన సందోహం నడుమ గణేష్ నిమజ్జనం

లేపాక్షి, ఆగస్టు 29 ప్రభాతవార్త

నిమజ్జనానికి తరలివెళుతున్న గణనాథుడు

మండలంలోని సిరివరం గ్రామంలో మారెమ్మ వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తప్పెట్టు, డ్రమ్స్ వాయిద్యాల నడుమ వినాయకుని విగ్రహాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా యువత కేరింతలు కొడుతూ గణేష్ ఊరేగింపు ముందుకు సాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులతో పాటు కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు.

ప్రశాంతంగా వినాయక నిమజ్జన వేడుకలు

డి.హిరెహాళ్ ఆగస్టు 29 ప్రభాతవార్త

నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు

వినాయక భక్త మండలి కమిటీల ఆధ్వర్యంలో వినాయకస్వామి నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. శుక్రవారం డి.హిరెహాళ్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో వినాయకస్వామి పండుగను పురస్కరించుకొని కొలువుదీరిన వినాయక విగ్రహాలకు మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. మండలంలోని గొడిసెలపల్లి, ఏం.హనుమాపురం, డి. హిరెహాళ్, పులకుర్తి తదితర గ్రామాల్లో వినాయకస్వామి విగ్రహాలను కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఊరేగింపు అనంతరం సమీపంలోని చెరువులు, చెక్ డ్యామ్ లు, నీటి కుంటలు, హెచ్ ఎల్ సి కాలువలో స్వామివారి విగ్రహాలను నిమజ్జనం చేశారు. వినాయక భక్తమండలి సభ్యులు రంగులు చల్లుకుంటూ ఊరేగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటూ స్వామివారి నిమజ్జనంకు తరలించారు. మండల పరిధిలోని మరికొన్ని గ్రామాల్లో కొలువుదీరిన వినాయకస్వాములను ఐదవరోజు, ఏడవరోజు నిమజ్జనంకు తరలించనున్నట్లు ఆయా కమిటీల సభ్యులు తెలిపారు. పోలీసుల ఆదేశాల మేరకు డీజేలు ఏర్పాటు చేయకుండా డబ్బులు, మంగళ వాద్యాలతో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తీసుకెళ్లారు. వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించిన ఆయాగ్రామాల్లో ఎలాంటిగొడవలు, ఇతర సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తమసిబ్బందితో పకడ్బందీగాబందోబస్తు నిర్వహించారు.

ఆదిగానిపల్లిలో పెద్దమ్మ దేవాలయాలకు కలశస్థాపన

కనేకల్లు ఆగస్టు 29 ప్రభాతవార్త

కలిసస్థాపన చేస్తున్న వైసీపీ నాయకులు గోపాల్

మండల పరిధిలోని అదిగానీపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ పెద్దమ్మ అవ్వ దేవాలయమునకు శుక్రవారం కలశ స్థాపన పూజ ఘనంగా నిర్వహించారు. శ్రీ పెద్దమ్మ అవ్వ దేవాలయమునకు నాయకుడు వైసీపీ నాయకుడు గోపాల్ శుక్రవారం కలిశాన్ని తలపై ఉంచుకొని ఊరేగించి కలస స్థాపన చేసి తన మ్రొక్కును తీర్చుకున్నారు. ఉదయాన్నే గంగపూజ వివిధ అభిషేకాలు ఆకు పూజ ప్రసాదము వినియోగించారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ యూత్ అధ్యక్షుడు మణికంఠ. నాగేష్ చిన్న వెంకటేశులు వెంకటేశులు నాగేంద్ర పోతన్న శివ దోణప్ప గ్రామ పెద్దలు విరూపాక్ష ఎల్లప్ప పూజారిశివన్న పెద్ద ఆంజనేయ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక విగ్రహాల నిమజ్జనం

బెలుగుప్ప, ఆగస్టు 29 ప్రభాతవార్త

నిమజ్జనానికి తరలి వెళ్తున్న దృశ్యం

బెలుగుప్ప మండల వ్యాప్తంగా ఘనంగా వినాయక విగ్రహాల నిమజ్జనం నిర్వహించారు. వినాయక మండపాలలో వినాయకుడికి మూడు రోజుల నుంచి అలంకరణ చేసి, విద్యుత్ బల్బుల కాంతులతో డెకరేషన్‌లు చేసి ప్రత్యేక పుష్పాలు, వివిధ రకాలుగా డెకరేషన్లు నిర్వహించారు. అదే విధంగా ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. శుక్రవారం సైతం ప్రత్యేకంగా పూజలు నిర్వహించి వినాయక దేవాలయం వద్ద లడ్డు వేలం వేయగా వేలంలో పోటీ పోటీగా పాడి పి.గోవింద, అలివేలమ్మ దంపతులు 75001కి వేలంలో దక్కించుకున్నారు. అందులో భాగంగా బ్రాహ్మణపల్లి తాండాలో లడ్డు వేలం వేయగా 91,250 రూపాయలకు బి.నారాయణ వేలం పాటలో లడ్డును దక్కించుకున్నారు. అనంతరం భక్తాదులు, యువత పెద్ద ఎత్తున ఊరేగించి గణనాథున్ని మంగేటి చెరువు గంగమ్మ ఒడిలోకి నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనానికి ఎస్ఐ శివ, పోలీసు సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు నిర్వహించడంతో నిమజ్జన కార్యక్రమం ఘనంగా ముగిసింది.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

గుత్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త

గిడుగు వెంకటరామమూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో శుక్రవారం తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో గిడుగు వెంకటరామమూర్తి 162వ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రాంధిక భాషల్లో వున్న తెలుగుభాషను ప్రజల వాడుక భాషగా తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని, సంఘసంస్కర్త, హేతువాదిగా ఆయనను నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబూబకర్, స్వర్ణాంబ, కుల్లాయిబాబు, రామ్మోహన్, నారాయణరెడ్డి, గోవిందప్ప, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుభాష తేనె వంటిది... మేరెడ్డిపల్లి శాసనం సజీవ సాక్ష్యం

-పాలాల్లో1388 నాటి తెలుగు శాసనం వెలుగు

విజయనగర శాసనంలో అద్భుతమైన తెలుగు

-విశ్లేషించిన చరిత్రకారుడు...మైనాస్వామి

గోరంట్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త

శాసన వివరాలు వెల్లడిస్తున్న మైనాస్వామి

శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం మేరెడ్డిపల్లి పొలాల్లోని ప్రాచీన శాసనం అద్భుతమైన తెలుగుభాష వచనములో వుందని చరిత్రకారుడు మైనాస్వామి విశ్లేషించారు. ఆగస్టు 29 తెలుగుభాష దినోత్సవం సందర్భంగా చరిత్రకారుడు కొందరు ఉపాధ్యాయులతో కలిసి అద్భుతమైన శాసనంలోని అంశాలను చదివి వినిపించారు. హరిహర రాయల కుమారుడైన రెండవ బుక్కరాయలు సామాన్య శకం 1388లో మేరెడ్డిపల్లి గ్రామ ప్రజల నీటి అవసరాల కోసం మరియు వ్యవసాయ అభివృద్ధి కోసం చెరువును తవ్వించడం చిత్రావతి నది నీటిని కాలువ ద్వారా చెరువుకు మళ్లించడం వంటి విషయాలను అద్భుతమైన తెలుగులో రాయడం జరిగింది. 138 నాటికి తెలుగుభాష చందోబద్ధమైన పద్యాల రూపంలో మరియు గ్రాంథికంలో ఉండేది కానీ మేరెడ్డిపల్లి దశమంద శాసనంలోని వచనం ఎంతో సరళంగా వుండడమేగాక అక్షరాలు గుండ్రంగా అందంగా వరుసలు వరుసగా వున్నాయని శాసనంలో వాడినపదాలను బట్టి విజయనగర సామ్రాజ్యంలోని పెనుకొండ సీమలో తెలుగుభాష తేనె వంటి మధురంగా వుండేదని అందుకు మేరెడ్డిపల్లి శాసనం సజీవ సాక్ష్యమని మైనాస్వామి వివరించారు. రాజులు కార్యకర్తల పేరు తరువాత గారు అని అచ్చ తెలుగులో సంబోధించడం తెలుగుభాష అభివృద్ధికి చిహ్నమని ఆయన పేర్కొన్నారు. అంతటి గొప్ప తెలుగుభాషను రాసిన కర్త పేరు శాసనంలో లేకపోవడం గమనించవచ్చు. శాసన కాలం శక వర్షం 1309 ప్రభావ సంవత్సరం మాఘశుద్ధ 15 గురువారం. (ఇంగ్లీష్ తేదీ సామాన్య శకం 1388 జనవరి 23). శాసనాన్ని పరిశీలించిన వారిలో ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, నాగేంద్ర, పరిశోధకులు శ్రీచరణ్‌నాగభూషణ, ఆంజనేయులు తదితరులు ఉన్నారు. పొలాల్లోని శాసనాన్ని మ్యూజియంకు తరలించాలని మైనాస్వామి విజ్ఞప్తి చేశారు.

చిక్కనేశ్వర వినాయక సమితి భరతనాట్యము

కనేకల్, ఆగస్టు 29 (ప్రభాత వార్త):

భరతనాట్యం చేస్తున్న బాలికలు

కనేకల్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ప్రతి ఏటా నిర్వహించే గణపతి ఉత్సవాల లో భాగంగా ఈసారి విశేషంగా భరతనాట్య సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం గణపతి విగ్రహాన్ని సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించి, వివిధ సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో, ఈసారి శ్రీ కళారాధన భరతనాట్య అకాడమీ వారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. శుక్రవారం సాయంత్రం శ్రీ చిక్కనేశ్వర కళ్యాణ మండపంలో కొలువుదీరిన మహాగణపతి సన్నిధిలో భరతనాట్య ప్రదర్శన వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ కళారాధన భరతనాట్య గురువులు విధుష్, జ్యోతి ఆధ్వర్యంలో చిన్నారుల ను

ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

జాతీయ క్రీడ దినోత్సవం పురస్కరించుకొని రుద్రంపేటలోని శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాలలో ఘనంగా క్రీడా దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఇఓ ప్రసాద్ బాబు అధ్యక్షతన, శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పల్లె కృష్ణ కిషోర్ ముఖ్యఅతిథిగా పాల్గొని తన ప్రసంగంలో.. చదువుతోపాటు ప్రతి విద్యార్థిని విద్యార్థులు క్రీడలను కూడా సమానంగా పాల్గొనేటట్టు ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహిం చాలన్నారు. ధ్యాన్ చంద్ క్రీడా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో క్రీడలకు ఉన్నటువంటి ప్రాముఖ్యతను తెలియజేశారు. డిఈఓ ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. గెలుపు, ఓటములను విద్యార్థులు సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీవీకే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం సుబ్బారావు, స్కూల్ గేమ్స్ ఇతర వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలన్స్ అవార్డ్స్ ఎక్కువ పాయింట్ సాధించినటువంటి మొదటి ఐదు పాఠశాలలకు ఇవ్వడం జరిగింది. ఇందులో ఫస్ట్ ప్లేస్‌గా జడ్పీహెచ్ ఎస్ నూతిమడుగు, రెండవ స్థానాన్ని జడ్పీహెచ్ఎస్ కొనకొండ్ల, మూడవ స్థానాన్ని జడ్పీ హెచ్ఎస్ బుక్కరాయసముద్రం, నాలుగవ స్థానాన్ని జడ్పీహెచ్ఎస్ ఎంజెపి ఏపి బిసి డబ్ల్యూ ఆర్ పెన్నోబిలం 5వ స్థానాన్ని జడ్పీ హెచ్ఎస్ సనప పాఠశాలలు ఆ పాఠశాలల పీడీలు, పాఠశాలల ప్రధానో పాధ్యాయిని ఉపాధ్యాయులు కార్యక్రమంలో అవార్డుతో పాటుగా సన్మానించారు.

శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పల్లె కృష్ణ కిషోర్

క్రీడల తోనే మానసిక శారీరక ఆరోగ్యం - మై భారత్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మైభా రత్ ప్రగతి పథం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మై భారత్ మీటింగ్ హాల్‌లో జాతీయ క్రీడా దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ ఇన్స్పెక్టర్ విజిలెన్స్ ఏపీ.టీ.ఎస్ ఏ.విశ్వనాథ చౌదరి, ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.వేణుగోపాల్, మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జి గోవర్ధన్ శ్రీనివాసులు, మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, నరేంద్రమోదీ విచార్ మంచ్ స్టేట్ ప్రెసిడెంట్ ఎంబి మహేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సత్య సౌమ్య, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జయ మారుతి, రుద్రయ్య, వ్యాయామ అధ్యాపకులు దాదావలి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న తిథులు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రప టానికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు కార్తీక్, ఇందు, కృతిక, జాతీయ యువ కార్యకర్తలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

గెలుపొందిన వారికి మెడల్స్, సర్టిపికెట్లు అందజేసిన దృశ్యం

సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

స్థానిక 3 వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో గిడుగు వెంకట రామమూర్తి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎం.పీ.శ్రీని వాసులు, సి.కరుణాకర్‌బాబు, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు జి.లావణ్య రామ్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.విద్యార్థిని విద్యార్థులు తెలుగు తల్లిగా, గిడుగు వెంకట రామమూర్తి, గురుజాడ అప్పారావు, కవయిత్రి మొల్ల, తాళ్ళపాక తిమ్మక్క మొదలగు వేషధారణలో వచ్చి వారి గురించి చెప్పడం జరిగింది. ఇందుకు గాను ప్రతి తరగతిలోను మొత్తం విద్యార్థులకు తెలుగులో ప్రశ్న వినోదం క్రీడను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలకి ఆంగ్ల భాష చదువుతో పాటు మన మాతృ భాషైన తెలుగు భాష, తెలుగు జాతి గొప్పతనం గురించి తెలియజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగు కవుల వేషధారణల్లో విద్యార్థులు

గంగ ఒడికి గణేశుడు!

- ఘనంగా గణనాథుల నిమజ్జనం! - రంగుల చల్లుకొని డ్యాన్సులు చేస్తూ.. దద్దరిల్లిన డీజే పాటల మోత !

రాప్తాడు, ఆగస్టు 29 ప్రభాతవార్త

వినాయక చవితి పండుగ నుంచి పూజలు అందుకుంటున్న గణపతి విగ్ర హాల నిమజ్జనం శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గణనాథుని ఉత్సవాలలో భాగంగా గణనాథు డికి పూలమాల వేసి స్వాగతం పలికారు. వీధుల్లో కొలువుదీరిన గణనాథుని విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. డీజే, డప్పులు, బ్యాండ్, శబ్దాల మధ్య యువతి, యువకులు చిన్నారులు డ్యాన్సులతో హోరెత్తించారు. రాత్రి వరకు గణనాథుని ఊరేగించి అనం తరం పండమేరు వాగులో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిన్నారులు, యువతి, యువకులు, మహిళలు తదితరు లు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనం నిర్వహిస్తున్న దృశ్యాలు

వ్యాయామం అలవాటు చేసుకోండి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ రోజూ గంట పాటు వ్యాయామం అలవాటు చేసుకోవాలని స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధరరెడ్డి పిలుపునిచ్చారు. హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా శుక్రవారం క్రీడాపోటీలు నిర్వహించారు. ముందుగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో భాగస్వామ్యం కావాలన్నారు. యోగా, వ్యాయామం, ఇతర క్రీడ లను ఎంచుకుని దృఢంగా ఉండాలన్నారు. వియాత్నంలో చాలా మంది ఉద యం 6 గంటల నుంచి వ్యాయామం చేస్తుంటారన్నారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్, ఏవో శ్రీనాథ్, వ్యాయమ అధ్యా పకులు యం.శ్రీనివాసులు నాయక్ ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొన్నారు.

హాకీ ఆడుతూ ధ్యాచ్ చంద్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మృతుడు ఫైర్ మెన్ సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సాయం

అనంతపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లా అగ్నిమాపక శాఖలో ఫైర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న వై.సుధాకర్ విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమా దంలో మృతి చెందిన విష యం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి క్లెమ్ అయిన 95 లక్షలు కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. వివరాల మేరకు.. మృతుడు వై.సు ధాకర్ విధి నిర్వహణలో భాగంగా రోడ్డు దాటుతుండగా యా క్సిడెంట్ జరిగి మరణించినట్లు వారు తెలిపారు. ఇటీవల అగ్నిమాపక శాఖ ఉద్యోగుల ప్రయోజనార్థం బ్యాంక్ ఆఫ్ బరోడాతో ఎంఒయు చేసి ఉన్నందున, వై.సుధాకర్ తన యొక్క శాలరీ అకౌంటు బ్యాంక్ ఆఫ్ బరోడాలో కల్గిండటం వలన, ఈ సంఘటన నిమిత్తం 95 లక్షలు క్లెయిమ్ అయినది. ఈ మొత్తాన్ని బిఓబి డిజిఎం ఎస్.కె.ప్రసాద్, ఆర్ఎం పి.అమర నాథ్ రెడ్డి, సాయినగర్ బిఓబి మేనేజర్ టి.కిరణ్‌కుమార్, ఇతర బ్యాంకు యాజమాన్యం బాధిత కుటుంబ సభ్యులకు ఉమ్మడి అనంతపురం జిల్లా అగ్నిమాపక అధికారి వి.శ్రీనివాస రెడ్డి, అసోసియేషన్ సభ్యులైనటువంటి ఎం.చంద్రశేఖర్, బి.మనోహర్, సిబ్బంది సమక్షంలో చెక్కు రూపంలో సంబం ధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేస్తున్న దృశ్యం

బాల్య వివాహాలు చేసినా, సహకరించినా చట్టరీత్యా నేరం

మాట్లాడుతున్న అతిథులు

కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కూడేరు, ఆగస్టు 29 ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయములో బాల్య వివాహాలు నిరోధించడంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి రాజశేఖర్ అధ్యక్షత వహిం చారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థా లను తెలియచేయుటకు, వాటిని నిరోధించుటకు గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలో కమిటీల ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని సమాజానికి పెద్దచేటని, అవరోధమని వీటిని తక్షణము నిరోధించాలని తెలియజేశారు. అదేవిధంగా బాల్య వివాహాలకు సంబంధించిన జీవోలు 31, 39 ఆవశ్యకతల గురించి కూడా వివరించారు. బాల్య వివాహాలపై అవగాహనతో చక్కని మ్యూజిక్‌తో అందరినీ ఉత్తేజ పర చుటకు ఎంపీడీవో కుళ్లాయి స్వామి రెండు పేరడీ పాటలను కూడా చక్కగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి రాజశేఖర్, గవర్నమెంట్ లాయర్లు మహేష్, అనూష విజయదుర్గ, ఆర్ఎంహె చ్ఓ డాక్టర్ హేమలత, ట్రైబల్ వెల్ఫేర్ సూపర్డెంట్ డి.సురేష్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ, రెడ్స్ ఎన్జీవో తరపున అనిత, పీహెచ్‌సి తరపున సూపర్వై జర్ రవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ, ఏపిఎం దేవానంద ఫిలిప్స్, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ గౌస్, వెలుగు మహిళా సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సింగనమల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా పట్నం ఫణీంద్ర.

నార్పల ఆగస్టు29, ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడిగా నార్పలకు చెందిన పట్నం పనీంద్ర నియామకం అయ్యారు ఈ సందర్భంగా పట్నం పనింద్రను పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పట్నం పనింద్ర మాట్లాడుతూ సింగనమల నియోజకవర్గ బీసీ అధ్యక్షునిగా తనను ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, తాను ఎంపిక కావడానికి కృషిచేసిన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, సింగనమల్ల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గ మండల కన్వీనర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్నం ఫణీంద్ర మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా బీసీలకు అందుబాటులో ఉంటూ.. బీసీలు వైసీపీకి అండగా నిలిచేలా పనిచేస్తానన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ బలోపే దానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గత 8 వసంతాలుగా సాక్షి దినపత్రికలో పాత్రికేయులుగా పని చేస్తూ వైసీపీకి ఎనలేని సేవలు చేశానన్నారు. వైయస్సార్సీపీకి నేను రాసిన వార్తలు ద్వారా ఎంతో మంది ఇతర పార్టీ కార్యకర్తలు వైఎస్ఆర్సిపిలోకి చేరారన్నారు. నన్ను నమ్మి నాకు ఈ పదవి ఇచ్చిన నాయకులు గర్వపడేలా పనిచేస్తానని తెలియజేశారు.

జగన్ తో పట్నం ఫణి

ఘనంగా వినాయక నిమజ్జనం

బుక్కరాయసముద్రం, ఆగస్టు 29 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయతీ పరిధిలోని గాంధీ నగర్‌తో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినా యక విగ్రహాలను భక్తులు నిమజ్జనాన్ని అత్యంత ఘనంగా వైభవంగా ఊరేగించుకుంటూ నిమజ్జనం నిర్వహించారు. గత మూడు రో జుల పాటు పూజలందుకున్న వినాయక విగ్రహాలను ఆటోలు ట్రాక్టర్ల ద్వారా ఊరేగింపు నిర్వహించారు భక్తులు బాణ సంచా పేలుస్తూ డీజే పాటలతో చిన్న పెద్ద ఆడ మగ తేడా లేకుండా ఆనందోత్సవాల మధ్య నిమజ్జనాన్ని జరుపుకున్నారు మూడు రోజులపాటు వినాయక మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గాంధీ నగర్ వాసులు దేవరిఇంటి ఆదినారాయణ ,శివ, బాలు ,రాజు, శ్రీరాములు, సోము, రమే ష్, శ్రీరాములు, భారతి,వరలక్ష్మి కాంతమ్మ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో పాల్గొన్న భక్తులు

దేశ భాషలందు తెలుగు భాష లెస్స

- చదువు భవిష్యత్తుకు మార్గాన్ని చూపిస్తుంది
- విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రానించాలి
- శ్రీ చైతన్య టెక్నో పాఠశాల సీఈఓ సంతోష్‌రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డి వెల్లడి

పామిడి, ఆగస్టు 29 ప్రభాతవార్త

దేశ బాషలందు తెలుగు భాష లెస్స అని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల సీఈఓ సంతోష్‌రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగుభాష దినోత్సవాన్ని పురష్కరించుకుని శుక్రవారం సీఈఓ సంతోష్‌రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డి తెలుగు వ్యవహారికి బాష పితామహులు గిడుగు రామ్మూర్తి పంతులు, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. చదువు భవిష్యత్తుకు మార్గాన్ని చూపిస్తుందని అందువల్ల విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. గ్రాంధిక భాషగా ఉన్నటువంటి తెలుగును సరళం చేసి వ్యవహారిక తెలుగు భాషలో గల అందాన్ని ఆనందాన్ని రమ్యతను తెలుగు జాతికి తెలియజేసిన గిడుగు రామ్మూర్తి పంతులు మహోన్నతుడని కొనియాడారు. తెలుగు అనేది మన మాతృభాష అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లో ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా తెలుగు భాషను మాట్లాడటం జరుగుతుందని తెలిపారు. పాండిత్యం సాహిత్యం సాంస్కృతికతను వింటూ అనందించేందుకు అలనాడు శ్రీకృష్ణదేవరాయలు అష్టదిగ్గాదిక కవులను నియమించుకున్నారని వివరించారు. కవులు వేమన, గుర్రం జాషువా, కందుకూరి వీరేశలింగం పంతులు, చౌడప్ప, అందించిన సేవలు అమోఘం అన్నారు. క్రీడల ద్వార ఆరోగ్యం మానశిక ఉల్లాసం శరీర దృఢత్వం ప్రశాంతత కలుగుతాయంటూ ప్రతివిద్యార్థి హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యతో పాటు క్రీడల్లోనూ రానిస్తూ దేశాభివృద్ధిలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటకాలు, కవితలు పలువు రిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గిడుగు రామ్మూర్తి, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం.

.తెలుగు భాష దినోత్సవ చిత్రపటాలను ప్రదర్శిస్తున్న దృశ్యం.

మెరిట్ జాబితా విడుదల

అనంతపురం వైద్యం ఆగస్టు 29 ప్రభాతవార్త

వైద్య ఆరోగ్యశాఖ లో ఖాళీగా ఉన్న ఎఫ్ఎంఓ శానిటరీ అటెండర్ వాచ్ మెన్ పోస్టలకు సంబంధించి ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయగా సదరు పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థుల మెరిట్ జాబితాను ప్రభుత్వ అధికార వెబ్సైట్ లో అందుబాటులో ఉంచినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో త్వరలో సెలెక్షన్ జాబితాను విడుదల చేస్తామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు

ఘనంగా వినాయక నిమజ్జనం

ఆత్మకూరు ఆగష్టు 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం వినాయక విగ్రహాలుకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి ,ప్రత్యేక అలంకరణలు గావించి గ్రామాల్లో నిమజ్జనానికి తరలి వెళ్లాయి. వినాయక నిమజ్జనం కారణంగా స్థానిక ఎస్ఐ లక్ష్మణరావు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందో బస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నిమజ్జనానికి తరలిపోతున్న వినాయక విగ్రహాలు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం వేడుకలు

ఆత్మకూరు ఆగష్టు 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అతడు చేసిన సేవలును కొనియాడారు .తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పాటలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది.తెలుగు బాషా ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్‌మాష్టర్ లక్ష్మిదేవి,తెలుగు టీచర్ రామాంజినేయులు ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్‌లో తెలుగు దినోత్సవం వేడుకలు

.గుడ్డాలపల్లిలో నిషేధించిన కలుపుమందు గ్లైఫోసేట్లపై దాడులు

గార్లదిన్నె ఆగస్టు 29 ప్రభా తవార్త: గార్లదిన్నె మండల కేంద్రంలోని గుడ్డాలపల్లి గ్రామంలోని అక్రమంగా కొంతమంది రైతులు కొద్ది రోజుల నుంచి నిషేధించిన కలుపుమ ందు గ్లైఫోసేట్ అమ్ముతున్నారన్న సమాచారాన్ని తెలుసుకున్న అనంత పురం సహాయ వ్యవసాయ సంచాల కులు జిఎం అల్తాఫ్ అలీ ఖాన్ మరి యు సిబ్బందితో కలిసి శుక్రవారం గుడ్డాలపల్లి గ్రామ ంలో దాడులు నిర్వహించగా ఒక రైతు ఇంటి దగ్గర 2 డబ్బాలు (ఒక్కోటి 5లీటర్లు) దొరికాయి వాటిని స్వాధీనం చేసుకున్నారు..ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సాయి లక్ష్మి, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్, ఏఈఓ హరి, గ్రామ రెవెన్యూ అధికారి శ్రీకాంత్ రెడ్డి మరియు విఆర్ఏలు పాల్గొన్నారు.

అధికారులు స్వాధీనం చేసుకున్న నిషేదించిన మందు డబ్బాలు

.డిఎస్‌సి మెరిట్ లిస్ట్ ఎందుకు విడుదల చేయలేదు

-ఉద్యోగాలు మెరిట్ లేకుంటే రాజకీయ ప్రాతిపదికన
-ప్రభుత్వం సమాధానం చెప్పాలి- పోతుల నాగరాజు

అనంతపురం, ఆగస్టు29 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం డిఎస్‌సి మెరిట్ లిస్ట్ విడుదల చేయకుండా అభ్యర్థులను సర్టిఫికెట్లను వెరిఏ ్ కేషన్‌లో వున్న మతలబు తెలి యజేయాలని, ప్రభుత్వం చేసు ్ న్న విధానం పట్ల అనేక అనుమానాలకుతావిస్తోందని తక్షణం ముఖ్యమంత్రి జోక్య చేసుకుని మెరిట్ లిస్ట్‌ను విడుదల చేసిన తర్వాత కాల్‌లెటర్లు పంపాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ పోతుల నాగరాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిఎస్‌సి మెరిట్ లిస్ట్ ఎందుకు విడుదల చేయలేదని, ఉద్యోగాలు మెరిట్ ప్రాతిపదికన లేకుంటే రాజకీయ ప్రాతిపదికన అన్నది అభ్య ర్థులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నాడు. ఇప్పటికే డిఎస్‌సి నియామ కాలలో అభ్యర్థులు తీవ్ర ఆందో ళనకు గురౌతున్నారని, తక్షణం మెరిట్ లిస్ట్ విడుదల చేసి, రిజర్వేషన్ అభ్య ర్థుల మెరిట్‌ను కూడా విడుదల చేసి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో నకిలీ అభ్యర్థులను గుర్తించి మెరిట్ అభ్యర్థులకు న్యాయం చేకూరే విధంగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశాడు.

మాట్లాడుతున్న పోతుల నాగరాజు

సీనియార్టీ జాబితాను ప్రకటించాలి

- సచివాలయ ఉద్యోగులు ఆర్‌డిఎంఏకి వినతి

అనంతపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త

సీనియార్టీ జాబితాను ప్రకటించాలని జిల్లా గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం రాయలసీమ రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి (ఆర్‌డిఎంఏ)నాగరాజును కలిసి వినతి చేశారు. ఆర్‌డిఎంఏగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉద్యోగుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియార్టీ జాబితా ప్రకటన వీలైన ంత త్వరలో పకడ్బందీగా ప్రకటిస్తామని సంఘం నాయకులకు సిడిఎంఏ హామి ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో సంఘం జెఏసి నాయకులు డి.సుధాకర్, వి.లక్ష్మినా రాయణ, మల్లికార్జున, సిరాల చంద్ర, వరప్రసాదు, శివశంకరయ్య, వినయ్, మం జునాథ్, మహేష్‌నాయక్, మల్లన్న రవికుమార్, రమేష్ ఆదినారా యణ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సిడిఎంఏకి పుష్పగుచ్ఛం అందజేసి అభి నందనలు తెలుపుతున్న సచివాల య ఉద్యోగ సంఘం జెఏసి నాయకులు

క్రీడలతో పాటు విద్యలో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు

-డిఈఓ ప్రసాద్‌బాబు - శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాలలో ఘనంగా క్రీడా దినోత్సవం

ఆత్మకూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త

శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకెళ్తున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రానిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉటుందని డిఈఓ ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. జిల్లా కేంద్రం రుద్రంపేటలోని శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డిఈఓ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లోనూ రానించేలా తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రోత్సాహాన్ని అందిస్తూ హాకీ మాంతికుడు మేజర్ ధ్యాన్‌చంద్ ఆశయాలకు అనుగుణంగా క్రీడా స్ఫూర్తిని చాటాలంటూ క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకుని గెలుపోటములను సమానంగా తీసుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్‌లెన్స్ అవార్డులను అత్యదిక పాయింట్లు సాధించినటుంటి 5 పాఠశాలలకు ఇవ్వగా అందులో 5వ స్థానాన్ని సనప జడ్పీహెచ్ఎస్ పాఠశాల దక్కించుకోగా అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ డాక్టర్ పల్లె కృష్ణకిషోర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, స్కూల్ గేమ్స్, ఇతర వ్యాయామ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్లుగా పదోన్నతి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో పనిచే స్తున్న ముగ్గురు బీసీ హాస్టల్స్ వార్డెన్లకు అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్లుగా పదోన్నతి కల్పిస్తూ ఆ శాఖ డైరెక్టర్ మల్లికార్జున శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అందులో అనంతపురం బీసీ హాస్టల్ నెంబర్ 2 వార్డెన్ సి.మ

పుట్టపర్తి మున్సిపాలిటీకి రూ.2కోట్లు స్పెషల్ గ్రాంట్ మంజూరు

పుట్టపర్తి టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అభ్యర్థన మేరకు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ స్పందించి పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి స్పెషల్ గ్రాంట్ కింద రూ.2 కోట్లు మంజూరు చేశారు శుక్రవారం వారు తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీ లో త్రాగునీటి సరఫరాకు, రోడ్ల నిర్మాణానికి కాలువ నిర్మాణానికి,వీధిలైట్లు, పార్కుల అభివృద్ధికి రాష్ట్ర పురపాలక శాఖ నుంచి పుట్టపర్తి మున్సిపాలిటీ నిధులు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా పుట్టపర్తి పడమర వైపు రోడ్డు నిర్మాణానికి , పుట్టపర్తి ఎయిర్పోర్ట్ రోడ్డు నుంచి కమ్మవారి పల్లి ఎక్స్ రోడ్డు వరకు, పుట్టపర్తి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉన్న రోడ్డు నుంచి బ్రాహ్మణపల్లి బీడుపల్లి రోడ్ ,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి రోడ్ వరకు రహదారి నిర్మాణానికి మొత్తం రూ.6కోట్లు డిస్టిక్ మినరల్ ఫండ్ కింద మంజూరైనట్టు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా కలెక్టర్ చేతన్ గారి సహకారంతో డిఎంఎఫ్ నిధుల ద్వారా 75 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణాని కి మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధుల మంజూరుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,రాష్ట్ర మంత్రి

.మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

నారా లోకేష్ , జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, మరియు ముఖ్యంగా ఈ నిధుల విడుదలకు అన్ని విధాలుగా సహకారం అందించి త్వరగా నిధులు విడుదల చేసిన రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, ఆగస్టు 29 ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా మండపాలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతపురం నగరంలో వేణుగోపాల్‌నగర్, సాయిబాబా మందిరం వద్ద వినాయక మండపంలో శుక్రవారం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపం నిర్వాహకులు జడ్పి చైర్మన్‌ను సత్కరించారు. అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జడ్పి చైర్మన్ పాల్గొని భక్తులకు అన్నదానాన్ని స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎలాంటి విఘ్నాలు లేకుండా ప్రజలంతా తాము చేపట్టిన పనులు గణనాథుని ఆశీస్సులతో పూర్తి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు కృష్ణమూర్తితోపాటు నిర్వాహకులు సురేష్‌రెడ్డి,

అన్నదానం నిర్వహిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

వెంకటేష్, నగేష్, భాస్కర్, హరి, సాయి, బాబాతోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టిడిఆర్ బాండ్లు లబ్ధిదారులు ఎవరు..?

శానిటేషన్ అవినీతిపై ఏసీబీ విచారణ - నిలదీసిన వైసిపి ప్రజాప్రతినిధులు

హిందూపురం ఆగస్టు 29 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 33 వ వార్డులో దండురోడ్డు రెండవ క్రాస్ విస్తరణ కోసం కొందరు లబ్ధిదారులకు టిడిఆర్ బాండ్లను జారీ చేయాలన్న అజెం డాలోని అంశంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ బాండ్ల ఎవరికి ఇవ్వనున్నారన్న విషయంలో రహస్యం ఏమిటని.. ఆ ముసుగు వీరుల పేర్లు బయట పెట్టాలని మున్సిపల్ సీనియర్ కౌన్సిలర్ శివకుమార్ ప్రశ్నించారు. మున్సిపాలిటీ పరిధిలోని 38 మంది కౌన్సిలర్లు ఎవరు కూడా ఈ అంశాన్ని అడగకపోయినప్పటికీ, అజెండాలో చేర్చడంపై దీని వెనుక ఎవరి హస్తం ఉందని నిలదీ శారు. పార్టీలకతీతంగా కౌన్సిలర్లు అందరూ ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీ లించిన తర్వాతే ఈ అంశాన్ని ఆమోదానికి ఎజెండాలో వచ్చే కౌన్సిల్లో పెట్టవచ్చని సూచించడంతో అందరూ ఈ ప్రతిపాదన అంగీకరిస్తూ ఈ అంశాన్ని పెండింగ్ లో పెట్టాలని నిర్ణయించారు. మరోవైపు తెలుగుదేశం పార్టీలో చేరిన వైసిపి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఇంద్రజ ఏడాదికాలంగా కౌన్సిల్ సమావేశాలకు ఒకసారి కూడా రాకపోయినప్పటికీ ఆమె హాజరైనట్టు హాజరు పట్టికలో సంతకాలు చేసి ఉన్న విషయాన్ని వైస్ చైర్మన్ జబివుల్లా ఆధారాలతో సహా కౌన్సిల్లో ప్రశ్నించడం తీవ్ర చర్చనీయంశమైంది. వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు ఆసిఫ్, తదితరులు కూడా ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ మూడు నెలల వరుసగా కౌన్సిల్ మీటింగ్ లకు రాకపోతే సభ్యత్వం రద్దు అవుతుందని స్పష్టం చేశారు. కౌన్సిల్ సమావేశాలకు రాకపోయినప్పటికీ గౌరవేతనం ఇవ్వడాన్ని నిలదీశారు. దీనిపై సరైన సమాధానం చెప్పడంలో చైర్మన్ రమేష్ కుమార్ తడబడుతూ ఎదురు దాడి చేసే ప్రయత్నం చేశారు. గత వైసిపి పాలనలో కూడా వైసిపి కౌన్సిలర్లు కొందరు కౌన్సిల్ సమావేశాలకు రాకపోతే వచ్చినట్టు ఆనాడు సంతకాలు చేయించుకున్నారని ప్రత్యారోపణలు చేశారు. ఇదిలా ఉండగా

. నిలదీస్తున్న వైస్ చైర్మన్ తదితరులు

తెలుగు భాషా దినోత్సవం దృశ్యం

మున్సిపల్ శానిటేషన్ పనుల్లో భారీ అవినీతి జరిగిందన్న విషయంపై లోకాయుక్తకు అందిన ఫిర్యాదు పై ఏసీబీకి విచారణకు ఆదేశించడంతో ఈ అంశం కౌన్సిల్ సమావేశంలో హాట్ టాపిక్ గా మారింది. హిందూపురం మున్సిపాలిటీ అవినీతిపై ఏసీబీ విచారణ చేయడం అంటే కౌన్సిల్ కు సిగ్గుచేటని వైసిపి సభ్యులు అధికార పక్షం పై విమర్శలు గుప్పించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ. 92.5 కోట్ల నిధులు విడుదల చేయించారని అతి త్వరలో టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. అదే విధంగా గుడ్డం కోనేరు అభివృద్ధి కోసం అహుడా నుంచి రూ. 1.50 కోట్లు వచ్చాయని చెప్పారు. ఇవి కూడా త్వరలో టెండర్లు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రహదారులు, డ్రైనేజీల అభివృద్ధి, స్ట్రీట్ లైటింగ్ మొదలగు మౌలిక సదుపాయాలు కల్పనకు శరవేగంగా చర్యలు తీసు.కొంటున్నామని చెప్పారు. కౌన్సిల్ ప్రారంభానికి ముందు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలవేసి కౌన్సిల్ నివాళులర్పించింది. ఈ సమావేశంలో బిజెపి కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి, మద్దన జయప్ప, తదితర కౌన్సిలర్లు, డిఇ దస్తగిరి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు

ఫిర్యాదు ముగిస్తాం..సంతకాలు చేయండి..!

ః పరిష్కారం చూపకనే సంతకాలు చేయమన్న అధికారులు
ః ససేమిరా అన్న సీపీఐ నాయకులు

యాడికి(తాడిపత్రి),ఆగస్టు 29,ప్రభాతవార్తః

యాడికి పంచాయతీ ఆదాయానికి గండికొడుతున్న వారపు గొర్రెల సంతపైనా, పంచాయతీ నిధుల దుర్వినియోగంపైనా జిల్లా కేంద్రంలోని పీజీఆర్ఎస్‌లో సీపీఐ నాయకులు చేసిన ఫిర్యాదును పరిష్కరించకనే పంచాయతీ అధికారులు ముగించేయాలని చూడటం చర్చనీయాంశంగా మారింది. గత నెలలో సీపీఐ నాయకులు కలెక్టర్ స్థాయి పీజీఆర్ఎస్‌లో యాడికి పంచాయతీలో నిధులు దుర్వినియోగం అయ్యాయని, వారపు సంత గ్రామానికి చాలా దూరంలో ప్రయివేటు వ్యక్తులు నిర్వహిస్తుండటంతో అటు పంచాయతీ ఆదాయం పడిపోవడం, ఇటు గొర్రెల పెంపకదారులు ఇబ్బందులకు గురవడంపై ఫిర్యాదు చేయడం జరిగింది. వీటిపై క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కారం చూపాలని, వాటిని పరిష్కరించినట్లైతే ఫిర్యాదుదారులతో సంతృప్తి చెందినట్లు ఆమోదం తీసుకోవాలని ఉన్నతాధికారులు పంచాయతీ అధికారులను ఆదేశించారు. దీంతో పంచాయతీ అధికారులు సదరు ఫిర్యాదుదారులను పంచాయతీ కార్యాలయానికి పిలిపించి మీరిచ్చిన ఫిర్యాదును ముగించాల్సి ఉంది సంతకాలు చేయండి అంటూ పేర్కొనడం విశేషం. అయితే సీపీఐ నాయకులు తాము చేసిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వివరించాలని, పరిష్కారం చూపకుండానే సంతకాలు చేయమంటే కుదరదని తెలపడం గమనార్హం. గతంలో కూడా గొర్రెల వారపు సంత ప్రయివేటు వ్యక్తులే చేసేవారు కదా అప్పుడెందుకు ప్రశ్నించలేదని ఓ పంచాయతీ అధికారి ప్రశ్నించగా అప్పుడు కనీసం గ్రామ సమీపంలోనైనా

పంచాయతీ అధికారులతో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

నిర్వహించేవారని, పంచాయతీకి కొద్దోగొప్పో ఆదాయం సమకూరేదని సీపీఐ నాయకులు తెలిపారు. మాకు తోచిన వివరణ రాసి పంపిస్తాము, మీరు వెళ్లండి అని ఆ అధికారి సీపీఐ నాయకులతో పేర్కొనడం, తాము మళ్లీ ఫిర్యాదు చేయడానికి వెనుకాడమని వారు సమాధానమివ్వడం, గొర్రెల పెంపకందారులతో త్వరలోనే ఆందోళన చేపడతామని సీపీఐ నాయకులు తెలపడం కొసమెరుపు. ఈ ఆసక్తికర చర్చ ఈఓఆర్డీ శశికళ, పంచాయతీ అధికారి లక్ష్మేంద్ర, సీపీఐ నాయకులు వెంకటరాముడు యాదవ్, రాముడు, శివన్న, రసూల్‌ల మధ్య చోటు చేసుకుంది.

వైరాన్ని మరచి..పేరాన్ని కలసి..!

ః పేరం నాగిరెడ్డి, పేరం స్వర్ణలతలను కలసిన జేసీ ప్రభాకర్‌రెడ్డి
ః ఆ ఇద్దరి ఆరోగ్య, యోగక్షేమాలపై జేసీ ఆరా

తాడిపత్రి, ఆగస్టు29, ప్రభాతవార్తః పేరం కుటుంబ సభ్యుల విషయంలో శుక్రవారం తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సుదీర్ఘ కాల వైరాన్ని పక్కన పెట్టి సీనియర్ నాయకులు పేరం నాగిరెడ్డి, పేరం స్వర్ణలతల ఇళ్లకు స్వయంగా జేసీ ప్రభాకర్‌రెడ్డి వెళ్లి పరామర్శించి రావడం పట్ల ఆసక్తికర చర్చ సాగుతోంది. తెదేపాలో పాతికేళ్ల సీనియర్ నాయకులు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ నాయకులు పేరం నాగిరెడ్డి ఇటీవల హైదరాబాద్‌లో మోకాళ్లకు శస్త్ర చికిత్స చేయించుకొని మూడు రోజుల కిందట తాడిపత్రిలోని తన స్వగృహానికి వచ్చారు. విషయం తెలుసుకున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి శ్రీనివాస పురంలోని పేరం నాగిరెడ్డి ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలు తెలుసు కొని పరామర్శించారు. అరగంట పాటు పేరం నాగిరెడ్డితో ముచ్చటించిన తర్వాత తిరిగి వెళుతూ పేరం నాగిరెడ్డి కుమారుడు పేరం గోకుల్‌నాథ్‌రెడ్డిని 'అప్పుడప్పుడు కలుస్తా ఉం డు.. కలవకపోతే ఎలా' అంటూ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం గాజుల కిష్టప్ప వీధిలో నివసిస్తున్న, ఇటీవల తలకు శస్త్ర చికిత్స చేయించుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలత ఇంటికి జేసీ ప్రభాకర్‌రెడ్డి వెళ్లి పరామర్శించడం కూడా ఆసక్తికరంగా మారింది. ఈ

పేరం నాగిరెడ్డిని పరామర్శిస్తున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

పేరం స్వర్ణలత యోగక్షేమాలను విచారిస్తున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఇందులో ఎలాంటి రాజకీయం లేదు తల్లి..నీకు ఆపరేషన్ అయిన విషయం తెలుసుకొని పరామర్శించి వెళదామని వచ్చాను తప్ప మరేమీ లేదని హాస్యోక్తి విసిరారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇటీవల ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీలో జేసీ ప్రభాకర్‌రెడ్డి, పేరం నాగిరెడ్డి కలసి పదం కలిపి కదం తొక్కడం, ప్రస్తుతం జేసీ తన వైరాన్ని మరచి పేరాన్ని కలవడం రాజకీయ చర్చకు దారితీసిందని చెప్పవచ్చు.

జిల్లా టాప్ 6 లో ఉండాలి అన్న క్యాంటీన్లలో, మున్సిపాలిటీలలో పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి

అన్ని చెరువులకు నీరందించేలా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలి.- అధిక ధరలకు యూరియా అమ్మితే చర్యలు తీసుకోవాలి - వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 29 ప్రభాతవార్త

అన్న క్యాంటీన్లలో, మున్సిపాలిటీలలో పరిశుభ్రత, ఇతర అంశాల్లో అనంతపురం జిల్లా రాష్ట్రంలో టాప్ 6 లో ఉండేలా అధికారులు పనిచేయా లని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనం తపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పెన్షన్లు, అన్న క్యాంటీన్లు, మున్సిపాలిటీలలో శానిటేషన్, ఇరిగేషన్, ఐసిడిఎస్, యూరియా, విద్యుత్ శాఖ, ఏపీఐఐసి భూ సమస్యలు, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడి ఓలు, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, ఐసిడిఎస్, తదితర శాఖల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వ హించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల అమలులో రాష్ట్రంలో అనంతపురం జిల్లా 4వ స్థానంలో నిలవడం పట్ల మున్సిపల్ కమిషనర్లకు అభినందనలు తెలిపారు. అన్న క్యాంటీన్లలో పరిశు భ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నాణ్యత మరింత పెంచాలన్నారు. సాను కూల ప్రజా అవగాహనకు సంబంధించి మున్సిపల్ సేవల పరిధిలో రోజు ఇంటి నుంచి చెత్తను సేకరిస్తున్నారా, మీ పరిధిలో చెత్తకుప్పలను 24 గంటలలోపు తొలగిస్తున్నారా లేదా, మున్సిపాలిటీలో డ్రైనేజీలు పరిశుభ్రం చేస్తున్నారా అన్న అంశాలకు సంబంధించి మరింత పురోగతి చూపించాలని, పరిశుభ్రతపై మున్సిపల్ కమిషనర్లు పరిశీలన చేయాలన్నారు. రోజు ఇంటి నుంచి చెత్త సేకరించాలని, డ్రైనేజీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ అంశంలో జిల్లా రాష్ట్రంలో టాప్ 6 లో ఉండేలా పనిచేయాలన్నారు. ఒకటవ తేదీన పెన్షన్ల పంపిణీకి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, అన్ని విధాల సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో 304 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉండగా, ప్రతి చెరువులకు నీరు నింపేలా, భూగర్భజ లం పెంచేలా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. వచ్చే వారం రోజుల్లో 50 చెరువులకు నీరు నింపేలా చూడాలని మైనర్ ఇరిగేషన్ ఎస్ఈని ఆదేశించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని దానిని కొనసాగించాలని, రైతు సేవ కేంద్రాలు, డిసిఎంఎస్ లలో అవసరమైన చోట ఎరువులను అందు బాటులో ఉంచాలన్నారు. రైతు సేవ కేంద్రాలలో, ప్రైవేట్ చోట ఎరువుల అమ్మకాలపై విలే జ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు మానిటర్ చేయాలన్నారు. ఎరువుల అమ్మకాలను రికార్డ్ చేస్తు న్నారా లేదా అనేది చూడాలని, ఎక్కడైనా ఎరువుల నిల్వ అయి పోతే వెం టనే తెలియ జేయాలన్నారు. ఒక హెక్టార్‌కు ఎంత ఎరువులు కావాలి అనేది రైతులకు అవగాహన కల్పించాల న్నారు. జాయింట్ టాస్క్ ఫోర్స్ తోపాటు తాము కూడా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయడం జరుగు తుందని, అధిక ధరలకు యూరియా అమ్మితే చర్యలు తీసుకోవాల న్నారు.జిల్లాలో 21 సబ్ స్టేషన్ లో ఉండగా, వాటి చుట్టూ భూమి తీసుకుని సోలార్ ప్లాంట్లు పెట్టి గ్రీన్ ఎనర్జీని జనరేట్ చేయడం కోసం పీఎం కుసుమ్ కింద 111 మెగావాట్ల సోలార్ జనరేషన్ కోసం అవసరమైన 499.5 ఎకరాలకు సంబంధించిన భూమి అవసర మవుతుందని, ఇందుకు సంబం ధించి ప్రైవేట్ భూమిని రైతుల దగ్గర కొంటామని కంపెనీ వారు చెబుతు న్నారని, ఇందుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో తాము కూడా ఒక సబ్ స్టేషన్ తనిఖీ చేయడం జరుగుతుందని, ఆర్డీఓలు కూడా వారి పరిధిలో సబ్ స్టేషన్లను తనిఖీ చేయాలని, వారం రోజుల్లోపు భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఏపీఎస్పీసీఎల్ పరిధిలో ఆల్టా మెగా సోలార్ పార్క్ కోసం అవసరమైన భూమిని సేకరించాలన్నారు. గుంతకల్లు, సింగనమల, రాయదుర్గం నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఈ పార్కుల కోసం ఒక్కోచోట 50 ఎకరాల భూమిని గుర్తించాలని తహసీల్దారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఎరువుల అమ్మకాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

టిడిపిలో బగ్గుమన్న వర్గ విభేదాలు ఎమ్మెల్యే వద్దు టిడిపి ముద్దు అంటూ నినాదాలు చేసిన తెలుగు తమ్ముళ్లు

బుక్కరాయసముద్రం ఆగస్టు 29 ప్రభాతవార్త

సింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రం మండలంలో టిడిపిలో శుక్రవారం మరొకసారి వర్గ విభేదాలు జుగ్గు మన్నాయి. వివరాల్లోకి వెళితే బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఐదు మందిని ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఎంపిక చేసి నా విషయము తెలిసిందే అయితే ఫీల్డ్ అసిస్టెంట్ల మధ్య నకిలీజాబ్ కార్డులు విషయంలో మనస్పర్థలు రావడం తో గొడవపడిన విషయము కూడా తెలిసిందే. ఈ ఫీల్డ్ అసిస్టెంట్ల విష యం సంబంధిత అధికారులకు తెలియడంతో వారిని ఐదు మందిని విధుల నుండి తప్పించారు. గత రెండు రోజుల క్రితం తొలగించిన ఫీల్డ్ అసిస్టెంటు వారిలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వర్గానికి చెందిన సురేష్ అనే వ్యక్తిని మరల ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఫీల్డ్ అసిస్టెంట్ నుంచి తొలగించిన వ్యక్తిని మరల ఎలా తీసుకుంటారు అంటూ పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు సంబంధిత ఎంపీడీవో కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల నాయ కులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసు కురావడానికి ప్రతి కార్యకర్త తన సొంత డబ్బులు ఖర్చు పెట్టుకొని ఏక ధాటిగా పనిచేసి ఎమ్మె ల్యేని గెలిపించుకోవడం జరిగింది. నియోజక వర్గం లోనే టిడిపికి కంచు కోటగా ఉన్న బుక్కరాయసముద్రం ఎమ్మెల్యే ఎన్నికల్లో ఏడు వేల పైచిలుకు మెజారిటీని సాధించిన మండలం బుక్కరాయసముద్రం కార్య కర్తలను ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని జండా మోసిన కార్యకర్తకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యే వద్దు టిడిపి ముద్దు అంటూ నినా దాలు చేసుకుంటూ ఒంటిపైన పెట్రోలు పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించిన వ్యక్తిని తొలగించాలని డిమాండ్ చేశారు అలా జరగని పక్షాన టిడిపి అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని ముక్తకంఠంతో ఆవేదన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ పుల్లయ్య ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ దగ్గర గట్టి భద్రత చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అశోక్ కుమార్ సింగల్ విండో అధ్యక్షులు కేసన్న మాజీ గ్రామ సర్ప ంచులు బండి లక్ష్మీనారాయణ ఎస్ నారాయణస్వామి, డీలరు జింక శివ, మల్లేశు రామకృష్ణ పటేల్ బూసి చెరుకూరి నారాయణ స్వామి, తోపాటు వందలాదిమంది నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

మీడియాతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ శంకరయ్య ఘనంగా పదవి విరమణ కార్యక్రమము

అనంతపురం, ఆగస్టు 29, (ప్రభాతవార్త బ్యూరో)

విజయవాడ కేంద్రంగా ఆఫీసులో అసిస్టెంట్ పనిచేసే శంకరయ్య శుక్రవారం పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేహితులు ,బంధువులు ప్రత్యర్థన పాల్గొని శంకరయ్య సేవల కొనియాడారు. ఆర్టీసీలో ఆడిట్ విభాగంలో శంకరయ్య పనిచేసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిపోలో తిరిగి సంబంధిత ఉన్నతాధికారులు అప్పగించిన బాధ్యతలు నెరవేస్తూ వచ్చారు. ఆర్టీసీ సంస్థకు శంకరయ్య చేసిన సేవలను కొనియాడుతూ విజయవాడలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో శంకరయ్యను ఘనంగా సన్మానించారు. అనంతపురం జిల్లా యాడికి మండలానికి చెందిన శంకరయ్య పదవి విరమణ సందర్భంగా శంకరయ్య చేసిన సేవలను తోటి ఉద్యోగులు, బంధువులు మిత్రులు గుర్తు చేసుకున్నారు. శంకరయ్య పదవి విరమణ చేసిన సందర్భంగా ఆయన చేసే జీవితాన్ని ఆనందంగా సంతోషంగా గడపాలని మిత్రులు, బంధువులు , ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

శంకరయ్యను పలువురు సన్మానిస్తున్న దృశ్యం

నాటసారా రహిత జిల్లాగా అనంతపురం జిల్లా - కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 29 ప్రభాతవార్త

నాటసారా రహిత జిల్లాగా అనంతపురం జిల్లాని ప్రకటించడమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలో నవోదయం 2.0 పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 104 గ్రామాలను నాటుసారా రహిత గ్రామాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. నాటుసారా నిర్మూలనపై ఎప్పటికప్పుడు రైడ్స్ చేయాలన్నారు. ఎక్సైజ్ పోలీస్ అధికారులు కూడా వేగవంతంగా ఆలోచించి నాటుసారాని దూరం పెట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందులోభాగంగా నవోదయం 2.0, నాటసార నిర్మూలన కార్యక్రమం.. కంట్రోల్ రూమ్ నంబర్ 14405.. నాటసారాని తరిమికొడదాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అంటూ ఎక్సై జ్ శాఖ రూపొందించిన పోస్ట ర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్క రించారు.ఈ సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషన ర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరిం టెండెంట్ డి.రామ్మోహన్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రేవతి, ఎక్సైజ్ సీఐలు సత్యనారాయణ, సునీల్, సాగర్, సోమశేఖర్, సునీత, జయనాథ రెడ్డి, ఎస్ఐ జకీర్, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలలో మెడల్స్ సాధించిన అనాటమీ పి .జి. డాక్టర్ రూక్షణ

అనంతపురం వైద్యం ఆగస్టు 29 ప్రభాతవార్త

ఈనెల 25,26 వ తేదీలలో జాతీయస్థాయిలో పాండిచ్చేరిలోని జిప్మర్ పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యాలయంలో స్పందన్ 2025 పేరుతో మెడికోలకు జరిగిన ఆటల పోటీలలో స్విమ్మింగ్ పోటీలలో అనంత వైద్య కళాశాల అనాటమీ విభాగం ప్రథమ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థిని డాక్టర్ కే వై రూక్షణ 50 మీటర్ల బటర్ఫ్లై విభాగంలో సిల్వర్ మెడల్ ను,100 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో బ్రాంజ్ మెడలను జాతీయ స్థాయిలో సొంతం చేసుకుని అనంత కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం కళాశాలకు గర్వకారణం అని ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా అన్నారు. శుక్రవారం సదరు విద్యార్థిని తన చాంబర్ కు పిలిపించుకుని శాలువా తో పుష్ప గుచ్చాలతో సత్కరించారు. చదువుతో పా